

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 04 డిసెంబర్ 2025 పేజీలు 8


# లెక్క దాటితే వేటే..



## ఖర్చుల లెక్క.. చూపాలి పక్కా!! ప్రచార వ్యయంపై నిఘా..




**మేజర్ న్యూస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రతినిధిః** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే ప్రతిఅభ్యర్థి ప్రచారానికి సంబంధించిన లెక్కలు ఎన్నికల అధికారులకు సమర్పించాలి. సర్పంచి, వార్డు సభ్యులు గా బరిలో నిలిచే వారు ప్రత్యేక బ్యాంకు ఖాతా ద్వారా ఖర్చులు వెచ్చించాలి. ఖాతానెంబర్ నామపత్రాలు దాఖలు చేసే సమయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందించాలి.ఆర్వో అందజేసే ప్రచారవ్యయ పుస్తకాల్లో ఖర్చుల వివరాలు నమోదు చేయించాలి.పోలింగ్ ముగిసేవరకు అధికారులు అభ్యర్థుల వ్యయాన్ని మూడు విడతలుగా తనిఖీ చేస్తారు.

**పంచాయతీరాజ్ చట్టం ప్రకారం..**

బరిలో నిలిచిన వారు ప్రచారం చేయడానికి కేవలం ఆరు రోజుల సమయమే ఉంటుంది. 5వేల జనాభా దాటిన గ్రామపంచాయతీల్లో సర్పంచిగా పోటీ చేసే అభ్యర్థి రూ.2.50 లక్షలు,వార్డు సభ్యులు రూ.50 వేలకు మించి ఖర్చు చేయొద్దు. 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామపంచాయతీల్లో సర్పంచిగా పోటీ చేసే అభ్యర్థి ప్రచార వ్యయం రూ.1.50 లక్షలు, వార్డు సభ్యులు రూ.30 వేలకు మించి ఖర్చు చేయొద్దు.

**ప్రచార వ్యయంపై నిఘా..**

ఎన్నికల వ్యయ పరిశీలకులుగా పోటీచేసే అభ్యర్థుల వ్యయంపై దృష్టిసారిస్తారు. మండలానికి నాలుగైదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. బృంద సభ్యులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రచార తీరును పరిశీలిస్తారు. అభ్యర్థులవెంట తిరిగేజనం,వారి భోజనం, అల్పాహారం, ప్రచారకరపత్రాలు, వాహనాల ఖర్చులు అంచనా వేసి సంబంధిత అధికారులకు సమర్పిస్తారు.

**లెక్కమించితే వేటే..**

ఎన్నికల సంఘం ఖరారు చేసిన వ్యయ పరిమితులకు లోబడి ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఫలితాలు వచ్చిన 45 రోజుల్లోగా ఖర్చుల వివరాలు అధికారులకు సమర్పించాలి. వ్యయ పరిమితి మించినా, లెక్కలు చూపించకపోయినా వారిపై మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం కూడా విధిస్తారు.

# అభ్యర్థులను ఒత్తిడికి గురి చేయుద్దు : కలెక్టర్

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ః**



అభ్యర్థులను నామినేషన్ ఉపసంహరణలో ఎలాంటి ఒత్తిడికి, ప్రలోభాలకు గురి చేయవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.కలెక్టరెట్ కార్యాలయం లోని విసిహాల్‌లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత కింద నిర్వహించనున్న 8 మండలాల్లోని గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి నేటితో ఉపసంహారణ పూర్తి అవుతుందని పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించాలని సూచించారు.సర్వీస్ ఓటర్లకు,ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులకు, సపోర్టింగ్ స్టాఫ్ కు, ఎన్నికలలో ఉపయోగించే వాహన డ్రైవర్లకు ఫారం 14 ద్వారా పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాలని,వారి ఓటు ఉన్న సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ పంపిణి ప్రక్రియ సాఫీగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతిరోజు ఉదయం స్ట్రాంగ్ రూమ్ నుండి పోస్టల్ బ్యాలెట్ బాక్సులను పోలీస్ స్ట్రాంగ్ రూమ్ నుండి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ కు పోలీస్ బందోబస్త్ తో తీసుకెళ్లాలని అక్కడ గ్రామపంచాయతీల వారీగా బ్యాలెట్ బాక్స్ లను ఏర్పాటు చేసి అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాట్లు చేయాలన్నారు.సాయంత్రం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ కి పోలీస్ ఎస్కార్ట్ తో తరలించి భద్ర పర్చలని సూచించారు. ఈ ప్రక్రియను మొత్తం వీడియో రికార్డ్ చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఎలా ఉపయోగించాలో ఎంపీడీవో కార్యాలయంలోని ఫెసిలిటేషన్ సెంటర్ నందు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. మొదటి దశ లో జరిగే గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు నామినేషన్ల ఉపసంహరణ నేటి తో పూర్తవ్వడంతో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించాలని పోటీ చేసే అభర్థులు ఆరుగురు కంటే ఎక్కువగా ఉంటే బ్యాలెట్ పేపర్లు ప్రింట్ చేయాల్సింది కాబట్టి తగ్గిన ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఖరారు అయిన తర్వాత అభ్యర్థులతో ఆర్ ఓ లు సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమా వళి మార్గదర్శకాలు, ఎన్నికల ఖర్చుల నిర్వహణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మొదటి విడత, రెండో (మిగతా వార్త 2వ పేజీలో)

## ప్రభుత్వ నజరానా కోల్పోయిన కమ్మగూడ పంచాయితీ



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కమ్మగూడ గ్రామానికి సంబంధించి ఎస్టి మహిళ సర్పంచ్ రిజర్వేషన్ రాగా ఐదుగురు బరిలో దిగారు. గ్రామ ప్రజల అదృష్టం మేరకు రమావత్ విజయను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలో 8 వార్డులు ఉండగా ఆరో వార్డు మినహా మిగిలిన అన్ని వార్డులు ఏకగ్రీవం కావడం జరిగింది. ఆరవ వార్డు జనరల్ మహిళకు కేటాయించడం జరిగింది. ఇక్కడ పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణకు అంగీకరించకపోవడంతో ఆరో వార్డు మినహా సర్పంచ్ అభ్యర్థితో సహా మిగతా ఏడు వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఏకగ్రీవం అయితే రూ.10 లక్షల నుండి 15 లక్షల వరకు నజరానా ప్రకటించింది. ఈ విషయం తెలియక కమ్మగూడ గ్రామపంచాయతీ ఆరో వార్డు ఏకగ్రీవం కాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సాహక నజరానా కమ్మగూడ గ్రామపంచాయతీ కోల్పోయిందని చెప్పాలి. ఆరవ వార్డు నామినేషన్ వేసిన అభ్యర్థులు ఎలక్షన్ కావాలని కోరుకున్నట్లు విశ్వసనీయమైన సమాచారం.

# పదవి ముఖ్యం కాదు.. గ్రామ అభివృద్ధే మా లక్ష్యం

## మా తండ్రి ఆశయం కోసం కృషి చేస్తాం
## కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి సూది అనూష రాజశేఖర్ రెడ్డి



**వలిగొండ, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని ముద్దాపురం గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా సూది అనూష రాజశేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ మా మామ సూది నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా చేశారని పార్టీ కోసం ఆయన అహర్నిశలు పోరాడారని ఈమధ్య కాలంలోనే లారీ ప్రమాదంలో మరణించారనీ ఆయన చిరకాల కోరిక గ్రామ సర్పంచిగా గెలుపొంది గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉండేది గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో ముద్దాపురం గ్రామంలో జనరల్ రిజర్వేషన్ రావడంతో మాకు అవకాశం దొరికిందని ఆయన చిరకాల కోరిక నెరవేర్చే కల సహకారమైందని అనుకొని కాంగ్రెస్ పార్టీ రెబల్ గా పోటీ చేయడం జరిగిందని గ్రామ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం తపించేవాడని అన్నారు అనంతరం వారి కుమారుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తన వంతుగా గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మా నాన్న కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా ప్రకటించాలని ఎమ్మెల్యే ని కోరారు. అదేవిధంగా నేటి కాలంలో దేశంలోనే యువకులు రాజకీయాలలోకి రావాలని పెద్దపీట వేస్తుందని గతంలో పదవులు అనుభవించిన వారికి అవకాశం ఇవ్వకుండా పార్టీలో పనిచేసిన నరసింహారెడ్డిని గుర్తించి మాకు ఒకసారి అవకాశం ఇస్తే గ్రామ ని నా సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని ముద్దాపురం గ్రామ ప్రజలు కూడా ఆలోచించి మా తండ్రి జ్ఞాపకార్థం గ్రామ ప్రజలు మీరు ఇచ్చే ఆశీర్వాదం సర్పంచి పదవి అని అన్నారు మా తండ్రి కోరిక నెరవేర్చడం కుమారుడిగా నా కర్తవ్యం ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ముద్దాపురం గ్రామ ప్రజలను కోరారు.

## అభ్యర్థులను ఒత్తిడికి గురి చేయుద్దు

(మొదటి పేజీ తరువాయి)

విడత నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగిందని ఇలాగే అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా కలెక్టర్ కోరారు.అంతకుముందు అవినీతి నిరోధక శాఖ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ వీడియో కాన్ఫి రెన్స్ లో ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జడ్పీ సి ఈ ఓ వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీనివాస్,డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, ఈ వీడియో కాన్ఫి రెన్స్ కు హాజరైనారు.

## భవిత సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం



రామన్నపేట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో గల భవిత సాహితీ విద్య వనరుల కేంద్రం నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సమక్షంలో, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రామన్నపేట డాక్టర్లు వరుణ్ రెడ్డి, ఉదయ్ లు కలిసి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష హాజరై మాట్లాడుతూ ఈ కేంద్రం నందు ఉన్న వారందరికీ ఇక్కడ అందించే సేవలు మరువలేనివి, మనం ఎంత చేసిన తక్కువనే అన్నారు. ఎంతో మందికి సేవా చేయాలనే నిండు మనస్సు తో ఎన్నో సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఇక్కడ ఉండే దివ్యాంగ వికలాంగుల పట్ల అసభ్యకరంగా, చులకన భావంతో ఉండకూడదని, వారిలో ఎన్నో నైపుణ్యాలు దాగి ఉన్నాయని, వాటికి బయటికి తియలన్నారు. ఈ వైద్య శిబిరం నందు మొత్తం 20 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పండ్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రాల జిల్లా ఇన్చార్జి లింగా రెడ్డి, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, రిసోర్స్ పర్సన్ జంగమ్మ, ఫిజియథెరపిస్ట్ శ్వేత, షఫీ, వైద్య సిబ్బంది సిస్టర్స్ బూపాల, సబిత, హనుమాన్ ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు రేవతి, కవిత, బి.రేవతి, మమత, షమీమ్, పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ పసుపులేటి మధు



**గుర్రంపోడ్,మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం నడికుడ గ్రామంలో ఆ గ్రామ పోలీసు అధికారి మరియు గుర్రంపోడ్ ఎస్సై పసుపులేటి మధు జరగనున్న గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలక్షన్లలో భాగంగా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా హామీ ఇవ్వడం గానీ గొడవలు సృష్టించడం గాని , రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం గాని చేస్తేఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. నడికుడ గ్రామ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో గ్రామపంచాయతీ ఎలక్షన్లు జరుపుకోవాలని మరియు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల కోడ్ నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుర్రంపొడు ఎస్ఐ మధు హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ వార్డు మెంబర్లు



**త్రిపురారం, మేజర్ న్యూస్ః** త్రిపురారం మండలం బొర్రాయపాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన బొర్రాయిపాలెం మాజీ వార్డు మెంబర్స్ ముగ్గురు,1, గద్దల సైదయ్య 2, పరికెల ప్రసాద్,3, ఎర్రబోయిన రవి యాదవ్, మరియు పరికెల సైదులు, ఎర్రబోయిన అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిముళ్ళ బుచ్చిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవికుమార్ బొర్రాయిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు,నక్క సైదయ్య యాదవ్, గద్దల ధనంజి, పెండెం కృష్ణ,కలకొండ అశోక్, మొండి కత్తి వెంకటేశ్వర్లు, దానావత్ కృష్ణ,ఎర్రబోయిన చిన్న అంతయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## బోణి కొట్టిన బిఆర్ఎస్ పార్టీ



**హాలియా, మేజర్ న్యూస్ః** బోణి కొట్టిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి షేక్ కరీం సర్పంచ్ గా ఏకగ్రీవంగ ఎన్నిక కావడంతో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ తమను తాము పరిపాలించుకునే విధంగా చిన్న గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా పార్టీ అధికారం లేకపోయినా మేమంతా కెసిఆర్ వెంటే ఉంటామని తమ గ్రామానికి సర్పంచిగా ఏకగ్రీవం చేసుకొని కెసిఆర్ కి బహుమతిగా అందివ్వడానికి ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు నోముల భగత్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు,చెదురుబెల్లి రాములు, సురభి రాంబాబు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో విశ్వేశ్వరుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అష్టలక్ష్మి మండపంలో వేదమంత్రాలతో మంగళ ధనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు అదేవిధంగా బుధవారం కూడా పలువురు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## చరిత్ర సృష్టించే అభివృద్ధి చేశాం.. మళ్లీ అదే కొనసాగిస్తాం



**మునగాల,మేజర్ న్యూస్:** మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో ఐదు దశాబ్దాలుగా జరిగిన అభివృద్ధి గడిచిన ఐదు ఏళ్లలో చేసి చూపించమని కొంపెల్లి వీరబాబు గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. కాంగ్రెస్ పార్టీ బల పర్చిన అభ్యర్థి కొంపెల్లి వీరబాబు గౌడ్ తన ప్రచారాన్ని విస్తృతం చేశారు. ఆయన మాట్లాడుతూ పురాతన దేవాలయాలు ఆధునీకరణ, పంచాయతీ రహదారులు అభివృద్ధి ఇలా ఒక్కటి కాదు ఎన్నో పనులు చేసి ఉత్తమ పంచాయతీ గా పురస్కారాలు అందించి మన గ్రామ గౌరవానికి మరింత వన్నె తీసుకొచ్చిన ఘనత అని అన్నారు, భారీ మెజార్టీతో గెలిపించి చూపించాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు.

## 4 గ్రామపంచాయతీ లు ఏకగ్రీవం 12 గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు

**తిరుమలగిరి మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా తిరుమలగిరి మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు 4 గ్రామపంచాయతీలు 1. కొక్య నాయక్ తండ 2. రాజ నాయక్ తండ 3. సిద్ధి సముద్రం 4. మొండి చింత తండ, లలోని సర్పంచ్లు,37 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగతా 12 గ్రామపంచాయతీలులకు సర్పంచ్ మరియు 95 వార్డులు కు 28 మంది సర్పంచ్ అభ్యర్థులు,192 మంది వార్డులకు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరికి డిసెంబర్ 11వ తేదీన ఎన్నికలు జరగనున్నట్లు ఎంపీడీఓ,ఎన్నికల రిటర్నింగ్ అధికారి లాజర్ తెలిపారు.

# మరింత వేగవంతంగా అభివృద్ధి కార్యక్రమాలు

**యాదగిరి గుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిరంతరం అభివృద్ధి చెందుతూ, మరిన్ని సేవా కార్యక్రమాలను అమలు పరుస్తున్నది. ఈ అభివృద్ధి ప్రయాణంలో భాగంగా దేవస్థానంలో నూతనంగా నిర్మితమైన "శ్రీ శాంతా ఋష్యశృంగ అన్నప్రసాద కేంద్రం" పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాబడినది. భక్తులకు ఉచితంగా, పరిశుభ్రంగా, అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో అన్నప్రసాదాలను అందించేందుకు ప్రత్యేకంగా రూపకల్పన చేసిన ఈ కేంద్రాన్ని వేగేస్నా ఫౌండేషన్ వారు దాదాపు రూ.21 కోట్ల వ్యయంతో ఆధునిక వసతులతో నిర్మించారు. ఇందులో అత్యాధునిక కిచెన్ సదుపాయాలు, భారీ సామూహిక భోజన మండపం, వంట సామగ్రి, హైజీనిక్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, భక్తుల కోసం సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయబడ్డాయి. నిర్మాణ పనులు పూర్తి అయిన అనంతరం, ఈ భవనం దేవస్థానానికి నవంబర్ 30వ తేదీన అధికారికంగా అందజేయబడినది. దీనితో భక్తులకు ప్రతిరోజూ వేలమంది స్థాయిలో వ్యవస్థీకృతంగా అన్నప్రసాద వితరణ చేయుటకు వీలు కలిగింది. ఈ నూతన అన్నప్రసాద కేంద్రం ప్రారంభం వలన భక్తులకు మరింత పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందుతుంది. అధిక సంఖ్యలో భక్తులు సౌకర్యవంతంగా భోజనం చేయగలరు. సామాజిక సేవా కార్యక్రమాలకు, దాతృత్వ సేవ సంస్కృతికి మరో మైలురాయి చేరినట్లయింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృపతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా మరింత వేగంగా సాగుతాయని కార్యనిర్వాహణాధికారి తెలిపారు.



## దివ్యాంగులను గౌరవంగా చూడాలి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** దివ్యాంగులను గౌరవంగా చూసుకోవడం మనందరి బాధ్యత అని మండల విద్యాశాఖ అధికారి ఎలికట్టే గురువరావు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం ఆయన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిత కేంద్రంలో అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో బంగారిగడ్డ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి మారయ్య, ఫిజియోథెరపిస్ట్ గుండెబోయిన రమేష్, బి రాజేంద్రప్రసాద్, రామచంద్రు యాదమ్మ చంద్రహాంస తదితరులు పాల్గొన్నారు.

## పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో బుధవారం మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25 నాడు జరుపుకోనే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టరేట్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు ను డిసిపి అంకాక్ష్ యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ కమిటీ అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము డిసెంబర్ 25 నాడు జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకుంటారు. మన జిల్లాలో కూడా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవడానికి శాంతియుత వాతావరణం కల్పించాలని దానికి జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు దసరా,వినాయక చవితి, రంజాన్, బక్రీద్ పండుగలకు ఏ విధంగా శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేస్తారో అలాగే క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కూడా శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని మతాల వారిని ఆహ్వానించి,ప్రభుత్వం ద్వారా అన్ని ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. భువనగిరి పట్టణంలో అన్ని మతాలకు సంబంధించిన పండుగలు శాంతియుత వాతావరణంలో అన్ని మతాలవారు కలిసిమెలిసి జరుపుకుంటారు ఈ ఆనవాయితీని కొనసాగించడానికి తగిన ఏర్పాట్లు చేసి క్రైస్తవ సోదరులకు సహకారం అందించాలని వారు కోరారు కార్యక్రమంలో మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, కోశాధికారి బైరపాక సిరిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ రషీద్, కార్యదర్శి షేక్ బుర్హాన్, క్రైస్తవ పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రెవ.డి.జాన్సన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెవ. జూలియస్,కోశాధికారి బట్టు ప్రేమ్ కుమార్,రెవ. ఆనంద్ రావు,రెవ. కాస్పరాజు, కిరణ్ కుమార్, వివిధ సంఘాల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్అభ్యర్థి కల్లూరి అనిత వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారము ఆమె మీడియా తో మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పార్లమెంటు సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సం క్షేమ పథకాలతో పాటు గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ప్రజలందరికీఅందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి ఎల్లవేళలా చేస్తానని ఆమె అన్నారు. గ్రామపంచాయతీ సర్పం చ్ గా తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## సర్పంచ్ అభ్యర్థిగా మునుకుంట్ల పారిజాత

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి పీపల్ పహాడ్ గ్రామ స్థానిక సంస్థ ఎన్నికల కోసం బీజేపీ, బిఆర్ఎస్ కూటమి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు కలిసి బలపరిచిన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థురాలిగా మునుకుంట్ల పారిజాత–వెంకటేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో కొండ యాదగిరి, మెట్టు మహేశ్వర్ రెడ్డి,ఎర్ర అంజయ్య, రోషనగారి అశోక్ గౌడ్,చిర్ర రంగా రెడ్డి, నూనె సహదేవ్ యాదవ్, బత్తుల కృష్ణ గౌడ్, బకనగారి అశోక్ పాల్గొన్నారు.



## బిఆరెస్ నుండి మాజీ సర్పంచ్ సస్పెండ్

**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలా పాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల నీరజ అమరేందర్ రెడ్డిను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు మధు సూ దన్ రెడ్డి తెలిపారు.గతంలో టిఆర్ఎస్ పార్టీలో గెలుపొంది సర్పంచ్ గా ఉన్న వ్యక్తులు ఇప్పుడు జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ కాకుండా కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దృష్టి కి తీసుకెళ్లడం జరిగిందని, ఈ క్రమం లో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతు,గత ఆలేరు శాసనసభ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఓటమికి కారణం అయ్యి, నేడు అదే ధోరణి ప్రదర్శిస్తు కాంగ్రెస్ అభ్యర్థి కి ప్రచారం చేస్తున్నాడని గ్రామశాఖ కార్యవర్గంలో చర్చించి ఎడ్ల నీరజ అమరేందర్ రెడ్డి ని 6 సంవత్సరాలు పార్టీ నుంచి బహిష్కరించడం జరిగిందని మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన అధిష్ఠానం తప్పక చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

## ముగిసిన గ్రామపంచాయతీ నామినేషన్లు

**అనంతగిరి, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలో రెండవ విడత నామినేషన్ల స్వీకరణ మంగళవారం ముగిసింది. రెండో విడతలో మండలంలో ఆరు క్లస్టర్లలో నామినేషన్లు దాఖలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా 173 సర్పంచ్ స్థానాలకు 506 వార్డు స్థానాలకు అధికారులు నామినేషన్లు స్వీకరించారు. నామినేషన్లను పరిశీలించి పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను క్లస్టర్లో ప్రదర్శించనున్నారు. డిసెంబర్ 6న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుంది. డిసెంబర్ 14న పోలింగ్,ఓట్ల లెక్కింపు,ఉప సర్పంచ్ ఎన్నిక ఉంటుంది. రెండవ విడత ఎన్నికల ప్రచార ప్రక్రియ కూడా మొదలు కాబోతుండగా పల్లెల్లో ఎన్నికల జోష్ నడుస్తోంది.

## ప్రజలు పోలీసులకు సహకరించాలి

**చింతపల్లి మేజర్ న్యూస్:** రాబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్లో ప్రజలందరూ ఎలాంటి గొడవలు లేకుండా ఉండాలని వింజమూరు గ్రామంలో బుధవారం చింతపల్లి పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఎస్సై . ముత్యాల. రామ్మూర్తి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాలలో మండల వ్యాప్తంగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో ఏలాంటి సమస్యలు ఉన్న, గొడవలు ఉన్న తమ దృష్టికి తేవాలని లేదా 100 నెంబర్ కు డయల్ చేయాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. అదేవిధంగా సాధారణ గ్రామపంచాయతీ ఎలక్షన్స్ సందర్భంగా 17వ తేదీ వరకు గ్రామాలలో గొడవలు చేసినట్లయితే పోలీస్ యాక్ట్ ప్రకారం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని ప్రజలకు సూచించారు. విద్యార్థులైతే ఉద్యోగాలకు దూరమవుతారని సూచించారు.

## శ్రీకాంతాచారి ఆశయ సాధనకు కృషి చేయాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ పిలుపునిచ్చారు. బుధవారం శ్రీకాంతా చారి 16వ వర్ధంతి సందర్భంగా మండలంలోని పొడిచేడు లో శ్రీకాంతాచారి విగ్రహానికి ఎమ్మెల్యే సామేల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగం తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం తెలంగాణ రాష్ట్రం కోసం నాలుగు దశాబ్దాల పైగా ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఉద్యమాలు జరిగాయని, ఈ ఉద్యమాన్ని నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు, నాయకులు ఎగతాళి చేసి మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్ర నాయకులు చేస్తున్న అరాచకాలకు, శ్రీకాంతాచారి తన ఆత్మ బలిదానంతోనే రాష్ట్రం సిద్ధించాలని కలలు కన్నారని, ఆయన ప్రాణ త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్దన్, వెంకటరెడ్డి, లక్ష్మణ్, నాయకులు,పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ యూనివర్సిటీలో శ్రీకాంత్ చారి వర్ధంతి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఎస్ఎఫ్ ఎంజి యూనివర్సిటీ అధ్యక్షుడు మాచర్ల సుధీర్ మాదిగ మాట్లాడుతూ.. తెలంగాణఉద్యమంలో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర పోషించింది అని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారు ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టి, బీసీలే ఉన్నారని, ప్రత్యేక తెలంగాణ కోసం తన ప్రాణాలు కూడా లెక్కచేయకుండా 2009 నవంబర్ 29న ఎల్బీనగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సజీవదహనమై హాస్పిటల్లో ఉంటే బతుకులే మలితెలంగాణ కోసం చచ్చిపోతా అని ప్రకటించిన నికార్సైన తెలంగాణ వాది శ్రీకాంత్ చారిఅన్నారు. ఇలాంటి అమరుల త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణ రాష్ట్రం వారి ఆశయాల సాధనకై తెలంగాణ సమాజం నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు గాదరిశ విద్యార్థి నాయకులు వాడపల్లి నవీన్, మహేష్, స్టీఫెన్, ప్రవీణ్, శ్రీనాథ్, విజయ్ పాల్గొన్నారు.

# నామినేషన్ వివరాలను టీపోల్ యాప్‌లో నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజనంద్ లాల్ పవార్



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండలం గడ్డిపల్లి,పొనుగోడు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా ఎస్పీ నర్సింహతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బుధవారం నుండి శుక్రవారం వరకు జరిగే నామినేషన్ ప్రక్రియలకు స్వీకరణ కేంద్రాల్లో ఏర్పాట్ల గురించి తెలిపారు. గడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గడ్డిపల్లి,కుతుబ్ షా పురం, చిన్న గారకుంట తండా, మర్రికుంట అలాగ పొనుగోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో పొనుగోడు, రామచంద్రపురం, అప్పన్నపేట, కోదండరామపురం గ్రామపంచాయతీ సర్పంచులకు వార్డు సభ్యులకు నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.డిసెంబర్ 3 నుండి 5 వ తేది వరకు మూడు రోజుల పాటు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల ఆఖరి క్షణంలో వచ్చి ఇబ్బంది పడకుడదని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు నామినేషన్ వేసే సమయంలో ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలని కోరారు.నామినేషన్ వివరాలను ఎప్పటికప్పుడు టీ పోల్ యాప్ లో నమోదు చేయాలని చివరి రోజు ఎక్కువ మంది అభ్యర్థులు వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. తదుపరి జిల్లా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతి యుత వాతావరణం లో జరిగేందుకు 5 అంచేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని,నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామని నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలోనే వాహనాలను, ప్రజలను ఆపేసి అభ్యర్థి తో కలిపి ముగ్గురును మాత్రమే నామినేషన్ కేంద్రలోకి అనుమతిస్తున్నామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు నేర చరిత్ర గల వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయడం జరుగుతుందని, ఒకవేళ వారు ఎన్నికల్లో ఏమైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే వారిని బైండో ఇన్ చేసి రెండు నుంచి ఐదు వరకు లక్షలు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.పోలింగ్ జరిగేటప్పుడుకానీ,కౌంటింగ్ జరిగేటప్పుడు కానీపటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో సరోజ,డిటి స్రవంతి, ఆర్ వో లు, అధికారులు తదితరులు ఉన్నారు.

## దైద జానకమ్మను గెలిపించండి



త్రిపురారం మేజర్ న్యూస్: గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం మరియు ప్రజా సంఘాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి దైద జానకమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం మహిళ, ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీతో పనిచేసే సిపిఎం బలపరిచిన జానకమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. డబ్బులు,మద్యం కులం మతం ప్రాంతం వివిధ ప్రలోభాలతో వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని కోరారు. ఇప్పటికీ గ్రామం లో పారిశుద్ధ్యం మంచినీళ్లు మురికి కాలువలు, సిమెంటు రోడ్డు ,ఇండ్లు ఇండ్ల స్థలాలు లాంటి సమస్యలు ఉన్నాయని దీనితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని వీటికి పరిష్కారం రావాలంటే జానకమ్మ ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి దైర్య జానకమ్మ,సిపిఎం త్రిపురారం మండల కార్యదర్శి దైద శ్రీను గోగుల ఇద్దయ్య,అన్నపాక వెంకన్న,ఎస్ కె జానీ,అవిరేండ్ల మధు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కై ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధి కోసం ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వాలని మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలం ఇస్కబావి గూడెం గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తంగేళ్ల లలితా సీతారాం రెడ్డి అన్నారు. బుధవారము మీడి యాతో ఆమె మాట్లాడుతూ గత పదేళ్ల కెసిఆర్ పాలనలో గ్రామానికి జరిగిన అభివృద్ధిని కొనసాగిం చేందుకు గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగించాలని ఆమె కోరారు. ఓటర్లుతనను ఆశీర్వదించి గ్రామపంచాయతీ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకా లను అర్హులకు అందించడం తో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**ఆలేరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా ఆలేరు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి హాజరై మాట్లాడుతూ దివ్యాంగులను కించపర చకుండా,వారిని మనలో ఒకరిగా గౌరవించి,అన్ని విషయాల్లో సహకారం అందించాలని ఆమె ఆకాంక్షించారు.పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు ప్రాథ:మిక పాఠశాల ఉపాధ్యాయిని భారతమ్మను,దివ్యాంగుల రాష్ట్ర బాధ్యులు గుజ్జ అశోక్‌ను ఘనంగా సత్కరించారు.

## దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభను గుర్తించాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** దివ్యాంగులో ఉన్న ప్రతిభను తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరు గుర్తించాలని మండల విద్యాధికారి టి గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల వనరుల కేంద్రం భవితా కేంద్రం లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగులు ఏదో ఒక రంగంలో ప్రావీణ్యము పొంది ఉంటారని, తల్లిదండ్రులు వారి నైపుణ్యాలను గుర్తించాలని, వారు అందరిలాగే సమానమని వారు అన్ని రంగాలలో విజయం సాధించే విధంగా వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఐ ఈ ఆర్ పి షబానా, స్పెషల్ ఎడ్యుకేటర్ విమలమ్మ, అరుణ,సౌజన్య,రాములు, సిబ్బంది మోహన్, ఉమ, యాదగిరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన పర్నె శ్రీనివాస్ రెడ్డి




**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామ ప్రజలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పర్నె శ్రీనివాస్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.బుధవారం అంకిరెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ ఉమా మహేశ్వరస్వామి ప్రాచీన దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలూ నిర్వహించారు.ఈ నామినేషన్ కార్యక్రమానికి బీజేపీ నియోజకవర్గం ఎన్నిక ఇంచార్జి గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా ర్యాలీగా వెళ్లి నామినేషన్ అంకిరెడ్డిగూడెం నామినేషన్ స్వికరణ కేంద్రంలోని రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు.ఆయనతోపాటు 1వ వార్డు అభ్యర్థిగా బత్తుల అనూష-మహేష్,4వ వార్డు అభ్యర్థిగా బత్తుల పద్మ-జంగయ్య, 7వ వార్డు అభ్యర్థిగా రాపోలు రేణుక-సాయిలూ,రాపోలు జయమ్మ-లక్ష్మయ్య,8వ వార్డు అభ్యర్థిగా వలందాసు మహేష్ నామినేషన్ దాఖల చేశారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల మండల ఇంచార్జ్ రమణగోని శంకరయ్య, భాజపా పుర అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, దూడల బిక్షం గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి పోలో శ్రీధర్ బాబు దాసోజు బిక్షమాచారి, ఉడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం,పర్నె నర్సిరెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కడారి ఐలయ్య,ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, బత్తుల మహేష్, మహిళలు పాల్గొన్నారు.

## వికలాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి..



**నూతనకల్,మేజర్ న్యూస్:** వికలాంగులు మనో ధైర్యంతో ముందుకు సాగాలని వికలాం గుల నాయకుడు ఇమ్మారెడ్డినవీన్ రెడ్డి అన్నారు.దబుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ స్థానికసంస్థలఎన్నికల్లో వికలాం గులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రభుత్వ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆసరా పింఛన్ 6000 కు పెంచకపోవడం, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లలో దివ్యాంగుల కుటుంబాలను పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. వికలాంగులు సమాజంలో గౌరవంగా ఉండే విధంగా అవకాశాలు కల్పించాలని కోరారు.ప్రతి ఒక్క దివ్యాంగుడికి మోటరైజ్డ్ వెహికల్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మొయిన్ పాషాను అభినందించిన సీఐ



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త, సయ్యద్ మొయిన్ పాషా తన నిజాయితీని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మొయిన్ పాషా కు చెందిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ఎకౌంట్లో ఒక వ్యక్తి ఫోన్ పే ద్వారా ఇరవై ఐదు వేల రూపాయలు జమ అయ్యాయి. ఇది గమనించి స్థానిక సిఐ వెంకట్ రెడ్డి కి సమాచారం అందించారు. వెంటనే సిఐ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కి చెందిన మొహమ్మద్ పర్వేజ్ అహ్మద్ గా గుర్తించి అతని అకౌంట్ కు జమ చేశారు. అనంతరం సామాజిక కార్యకర్త సయ్యద్ మొయిన్ పాషా ను సిఐ, అభినందించారు.

## నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎస్పీ



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని కోదాడ డి.ఎస్.పి ఆర్. శ్రీనివాస్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఎవరైనా అతిక్రమించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు కార్యక్రమంలో డిఎస్పి వెంట ఎస్సై మోహన్ బాబు, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

**నూతనకల్, మేజర్ న్యూస్:** తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధుడు ఉమ్మడి నల్లగొండ ఉద్యమ నిర్మాణ దిక్సూచి కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి 21వ వర్ధంతిని ఈ నెల 5న సిపిఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు,గ్రామ శాఖ కార్యదర్శిలు,మండల కార్యదర్శి గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఘనంగా జరుపుకోవాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలో కామ్రేడ్ తోట్ల మల్సూర్ స్మారక భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామ్రేడ్ వి ఎన్ భౌతికంగా దూరమై 21 సంవత్సరాలు గడుస్తున్నా వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో, మండల పరిధిలోని చిల్పకుంట్ల,వెంకేపల్లి,యడవల్లి, తాళ్ల సింగారం,సోమ్లా తండా గ్రామాలలో నాటి సాయుధ పోరాటం నుండి నేటి వరకు బలంగా ఉందని గుర్తు చేశారు. వారి వారసులుగా పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని గుర్తు చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐఎం, వామపక్షాలు,లౌకిక శక్తుల బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి




యాదగిరిరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు యాకలక్ష్మి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు అంజపెల్లి లక్ష్మయ్య,నాయకులు బాణాల విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా దాసరి ఎల్లమ్మ ఏకగ్రీవం



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విశేష పరిణామం చోటుచేసు కుంది. గ్రామ ప్రజలు రాజకీయ భేదాలను పక్కనబెట్టి, గ్రామాభివృద్ధి, శాంతి, ఐక్యతను లక్ష్యం గా పెట్టుకొని దాసరి ఎల్లమ్మను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ అభ్యర్థులుగా వివిధ పార్టీల నుంచి బరిలో నిలిచిన ఇద్దరు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో ఎల్లమ్మ ఎన్నిక ఏకగ్రీవమైంది. గ్రామ పెద్దలు, ఇరు పార్టీ నాయకులు పాల్గొన్న సమావేశంలో ఎల్లమ్మ పేరు ఖరారు చేయటంతో గ్రామంలో సంతోష వాతావరణం నెలకొంది. ఈ సంద ర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ దాసరి ఎల్లమ్మ మాట్లా డుతూ గ్రామం అభివృద్ధికి పనిచేస్తాననీ తెలిపారు.ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థిగా గుండెబోయిన శిరీష



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి పెద్ద కొండూరు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల భారాస, సిపిఐఎం, కాంగ్రెస్ కూటమి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూటమి సభ్యులు అందరూ కలిసి బీఆర్ఎస్, సిపిఐఎం, కాంగ్రెస్ కూటమి బలపరిచిన అభ్యర్థిగా గుండెబోయిన శిరీష-ఇస్తారి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ జక్కడి సుమిత్రా-జేజేరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గుండెబోయిన మల్లేష్ యాదవ్,బద్దం బాల్ రెడ్డి, గూడూరు బాలవర్ధన్ రెడ్డి,ముప్పిడి శ్రీనివాస్, జక్కడి రమణారెడ్డి,గూడూరు దాన్ రెడ్డి జక్కడి దేవేందర్ రెడ్డి, పాక రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**చిలుకూరు మేజర్ న్యూస్:** మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని, పెంపొందించడానికి క్రీడా పోటీలు నిర్వహించి, వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ యం. గు రువయ్య, మాట్లాడుతూ, దివ్యాంగుల విద్యార్థులందరూ ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల సౌకర్యాలు పొందాలని, ప్రతి బుధవారం ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని, మంచి విద్యను అభ్యసించి ప్రభుత్వ ఆఫీసర్లుగా ఎదగాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఐ ఈ ఆర్ పిలు సుమలత, పద్మ, ఎంఆర్ సి సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర



**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్:** హైదరాబాద్ మహానగరంలో హిల్ట్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్రను అడ్డుకునేందుకు నాచారం ఇండస్ట్రియల్ ఏరియాలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తో కలిసి పర్యటించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, ఎంఎల్సీ సురభి వాణి దేవి, ఉమ్మడి నల్గొండ మాజీ ఎమ్మెల్యేలు,రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినీ గురుకుల పాఠశాలతనిఖీ



**త్రిపురారం మేజర్ న్యూస్:** త్రిపురారం మండలంలోని మినీ గురుకులం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి పాఠశాలలోనే విద్యార్థినిలతో వివిధ తరగతులకు సంబంధించిన నైపుణ్యాలపై వివిధ సబ్జెక్టులలో బ్లాక్ బోర్డు మీద వ్రాయించి చూడటం జరిగినది అదేవిధంగా మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు వివిధ రకాల స్కాలర్షిప్స్ ప్రతి ఒక్కరూ అర్హతలు బట్టి దరఖాస్తు చేయించాలని మండల విద్యాధికారికి ఆదేశించడం జరిగినది. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డి,విజయ కుమారి, ఎంఈఓ రవి,గుండెబోయిన సైదులు ఆర్ఐ పాఠశాల ప్రిన్సిపల్భారతి హాజరైనారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండల పరిధిలోని పాలెం తండా లో కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల .వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. అదికార పార్టీ పై విరక్తి చెంది కేసిఆర్పై నమ్మకం తో పాలెం తండా లో గులాబీ జెండా ఎగురవేయాలనే ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేతావత్. భిల్యా నాయక్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సభావట్. అనిత ,రామోజీ నాయక్,సబావట్. జైపాల్ నాయక్, రాజేష్ ,రవి,నవీన్,తార్య, బీమా నాయక్, భూపాల్ సపావట్ శంకర్, పాండు,రాము,జబ్బర్ నాయక్,శ్రీకాంత్,గోపి,పద్మ,శాంతి,చిట్టీ, శ్రీనివాస్ నాయక్,కుటయ్య,సేవా ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి

**కోదాడ,మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమం మలిదశ తొలి అమర వీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి నీ మంగళవారం కోదాడలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీ వంగవీటి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు శ్రీ మేకల శ్రీనివాస రావు ,అక్కిరాజు యశ్వంత్, యాదా రమేష్, జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కటకోజు నాగేంద్ర చారి, ఓరుగంటి పురుషోత్తం, సుంకరి లింగారెడ్డి,అంబళ్ళ నరేష్ గౌడ్ , శ్రీ కనమర్లపూడి శ్రీహరి ,అంబటి సుధాకర్ రెడ్డి, జెల్లా జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగ విద్యార్థినికి అభ్యసన సామాగ్రి అందజేత



**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** శారీరకంగా అంగవైకల్యం కలిగిన దివ్యాంగులను గౌరవించి వారికి చేయూత నివ్వాలని గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు మరియు ఇంచార్జ్ మండల విద్యాధికారిని వల్ల పట్ల పద్మ అన్నారు.బుధవారం కనగల్ మండలంలోని చిన్న మాదారం ఉన్నత పాఠశాలలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాటాడారు. పాఠశాలలో పనిచేస్తున్న రచయిత ఆంగ్ల ఉపాధ్యాయుడైన కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఆర్థిక సహకారంతో పాఠశాలలో ఆరో తరగతి చదివే దివ్యాంగ విద్యార్థిని గంటె కంపు దివ్య కు పరీక్ష పాడ్,కాపీ రైటింగ్ బుక్,స్టోరీ బుక్, ఎన్ను,కంపాస్ బాక్స్,పెన్సిల్ మొదలైన అభ్యసన సామాగ్రిని అందజేశారు. రచయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అంగవైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ,మనసుకు కాదని అంగవైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను కోరారు.దివ్యాంగ విద్యార్థులలో కూడా అసాధారణ ప్రతిభ దాగి ఉంటుందని దాన్ని వెలికి తీయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమన్వయ కమిటీతో ఎమ్మెల్యే పద్మావతి భేటీ



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ నియోజకవర్గం లో ఈనెల 14న జరగనున్న సర్పంచి ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ఘట్టం ముగియటంతో మంగళవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీలతో కలిసి మండల సమన్వయ కమిటీలతో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతి గ్రామం నుండి నామినేషన్ వేసిన వారి పేర్లను పరిశీలించారు.అదే విధంగా ప్రత్యర్థుల నుండి నామినేషన్లు వేసిన వారి పేర్లను పరిశీలించారు. నామినేషన్ల ఉపసంహరణకు నేడు,రేపు గడువు ఉండటంతో బుధవారం సాయంత్రం వరకుఅభ్యర్థులను ఫైనల్ చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యులు మేనేపల్లి చందర్రావు, పి సి సి డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు వంగవేటి రామారావు, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య,మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ఏ పూ రీ తిరుపతమ్మ, వైస్ చైర్మన్ బషీర్, చింతలపాటి శ్రీను, మండలపార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డీ,సంతోష రెడ్డి,కీత వెంకన్న, జైపాల్ రెడ్డి, భూతుకూరి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు



**బీబీనగర్,మేజర్,న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోలి సంతోష్ రెడ్డి తో పాటు పలువురు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పంజాల శ్రీనివాస్,నాయకులు పంజాల వెంకటేష్ గౌడ్, మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండి అక్బర్, నారగోనీ మహేష్ గౌడ్, టంటం జహంగీర్,ఎండి మోయిన్,పిట్టల శ్రీనివాస్, ఉప్పలాంచి శ్రీకాంత్,దేవరుప్పల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి .. అవకాశం ఇవ్వండి



**ఊభూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వాలని భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ధీరావత్ వెంకటేష్ నాయక్ అన్నారు. బుధవారము ఆయన మాట్లాడుతూ గ్రామానికి సేవ చేసే భాగ్యం కలిగించాలని,తనను ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూస్తానని, గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. పేదల కష్టాలు తీర్చడానికి మీ ముందుకు వస్తున్నానని, తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.

## సిద్ది సముద్రం తండా సర్పంచ్ గా ధరావత్ సుజాత ఏకగ్రీవ ఎన్నిక



**తిరుమలగిరి మేజర్ న్యూస్ :** తిరుమలగిరి మండలం సిద్ధి సముద్రం తండా గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా ధరావత్ సుజాత రాజశేఖర్ ను తండా గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన సర్పంచ్ సుజాత మాట్లాడుతూ నాపై నమ్మకంతో తండా గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు. తండా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, అభివృద్ధి విషయం లో రాజీపడనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను తండా గ్రామ ప్రజలకు అందరికీ అందించి గ్రామ అభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన తాను నిత్యం అందుబాటులో ఉం టా నని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు మరో మారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గుగులోత్ ప్రేమ ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలం కొక్యానాయక్ తండా గ్రామ పంచాయతీ లో సర్పంచ్, వార్డ్ మెంబర్ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నాం. సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గుగులోత్ ప్రేమ్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తండా గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తండా గ్రామ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తా నని, మండలంలోని కొక్యా నాయక్ తండా గ్రామన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తానని హామీ ఇచ్చారు. మరోసారి కొక్యానాయక్ తండా గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు.

## శ్రీకాంతాచారి విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలి



**మునగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి బుధవారం మండల కేంద్రంలోని గణపవరం రోడ్డు అండర్ పాస్ ఆవరణంలో ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ శ్రీకాంతాచారి బలిదానంతోనే తెలంగాణలోని సకలజనులు సమ్మె కట్టి తెలంగాణ సాధించుకున్నారని శ్రీకాంతాచారి ఆశయ సాధన కోసం నేటి తెలంగాణ రాష్ట్రం పాటుపడాలని శ్రీకాంతాచారి విగ్రహాన్ని ట్యాంక్ బండుపై నిర్మించాలని ప్రభుత్వానికి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ విజ్ఞప్తి చేశారు, శ్రీకాంతాచారి తెలంగాణ యువతకు ఉద్యోగాలు విద్యార్థులకు న్యాయం జరగాలని ఆత్మ బలిదానం చేసుకున్నాడని ఆయన అన్నారు,శ్రీకాంతాచారి కుటుంబానికి ప్రభుత్వం ఉన్నతమైన పదవి ఇవ్వాలని శ్రీకాంతాచారి వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించి స్పెషల్ హాలిడేగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శ్రీకాంత్ చారి ఆశయ సాధన కోసం నేటి యువత పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు నాగుల పరశురాములు, మండల ఎస్సీ సెల్ నాయకులు ఎల్ శీను, మైనార్టీ నాయకులు వహీద్,ఏలే శ్రీనివాస్, రెబ్బ హనుమంతరావు, రుద్ర రామారావు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో కుంచాల శ్రీనివాసరెడ్డి



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుంచాల శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి తనను సర్పంచ్ గా గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ తాను గోపాలమిత్రగా పనిచేసి పాడిరంగం, రైతుల అభ్యున్నతి కోసం గ్రామానికి చాలా సంవత్సరాలు సేవలందించినానని అన్నారు.అదేవిధంగా నన్ను సర్పంచిగా ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాభివృద్ధికి తోడు పడతానని అన్నారు. కార్యక్రమంలో దొంగరి శ్రీనివాస్, మట్టి పల్లి వెంకట్, తన్నీరు యాదగిరి, మిట్ట గడుపుల అనుకు, శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మండల ట్రాన్స్ కో ఏఈగా సృజన



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మండల ట్రాన్స్ కో ఏఈ గా సృజన బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆమె హుజూర్నగర్ డిఈ ఆఫీసులో సబ్ ఇంజనీర్ గా పనిచేసి పదోన్నతి పై నేరేడుచర్ల మండల ట్రాన్స్ కో ఏఈగా బదిలీపై వచ్చారు. ఇక్కడ ఏఈగా పనిచేసిన రవి వర్మ హైదరాబాద్ కార్యాలయానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏడి నాగిరెడ్డి, పాలకవీడు ఏఈ శ్రీనివాసులు, ఫోర్ మెన్ కృష్ణయ్య, అనిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానం



**అనంతగిరి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో హనుమంతుడి కొండపై వెలసిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 58 రోజులపాటు నిర్వహిస్తున్న నిత్యాన్నదానం బుధవారంతో ముగిసింది.మండల కేంద్రంలో తెలంగాణ శబరిమలైగా పేరుగాంచిన అయ్యప్ప సన్నిధిలో 58 రోజు అన్నదానం ఘనంగా నిర్వహించారు.కోదాడకు చెందిన సాయి స్వరూప్,దివ్య ఓరుగంటి రమేష్,లక్ష్మి దాతలుగా వ్యవహరించారు. ఆఖరి రోజు కావడంతో సుమారు 450 మంది అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు బిక్ష స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గురు స్వామి కొండపల్లి వాసు మాట్లాడుతూ తెలంగాణ శబరిమలై శ్రీహరి పుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నిత్యాన్నదానం 58 రోజులు దాతల సహకారంతో దిగ్విజయంగా పూర్తయిందన్నారు. అన్నదానానికి సహకరించిన దాతలకు స్వాములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎంతో మహిమగల అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రతి ఏటా 58 రోజుల పాటు వేలమంది అయ్యప్ప స్వాములకు అన్నదానాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎరసాని మన్మధ కుమార్, కాదం శ్రీను,పోలిశెట్టి నరసింహారావు,కొమెరా వెంకన్న,పాలిక నరసింహారావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకలు



**అనంతగిరి, మేజర్ న్యూస్:** జాతీయ వికలాంగుల దినోత్సవ సందర్భంగా భవిత సెంటర్ విద్యార్థులకు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు హాజరై ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధికి సర్వ శిక్ష అభియాన్ పథకాలు అనేక కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు.దివ్యాంగులు పట్ల ప్రేమ, అనురాగం,శ్రద్ధ,ప్రోత్సాహం ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పి ఓంకారం, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు మండల్ శ్రీనివాస్, సిఆర్పిలు వెంకటరమణ, హైమావతి,కార్యాలయం సిబ్బంది అనురాధ మాధవి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని తహసీల్దార్ నెలపట్ల నరేష్ అన్నారు.బుధవారం మండలంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్ళాలని కోరారు.అనంతరం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం, జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్,స్పెషల్ ఎడికేటర్ ఉపేందర్, లక్ష్మీప్రసన్న, భవిత ఐఆర్పి ఇందిర, ఎమ్మార్సీ సిబ్బంది దివ్య, చంద్రమౌళి,సతీష్, నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి అమరుడు తల్లికి దక్కని గౌరవం



**హుజూర్‌నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మకు ఏ ప్రభుత్వంలోనూ ఇప్పటికే అరుదైన గౌరవం లభించలేదు. ఉవ్వెత్తున ఎగసిపడుతున్న మలిదశ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి మరణంతో ఉద్యమం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్య భూమిక పోషించిన విషయం విధితమే అప్పటినుంచి చేతి కందిన కొడుకు తెలంగాణ రాష్ట్ర కోసం ఆత్మబలిదానం చేసుకున్నాడని ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేశాడని కొడుకు మరణంతో విలవిలలాడిన ఆ తల్లి కెసిఆర్ కుటుంబాన్ని నమ్ముకొని రాజకీయ ఆరంగేట్రం చేసి పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీకి సేవలందించి నా నేటికీ రాజకీయ సముచిత స్థానం దక్కలేదు. తెలంగాణ ఉద్యమాన్ని ,ఉద్యమకారులను అణచివేసేందుకు ప్రయత్నం చేసిన వారికే 10 సంవత్సరాల పాటు రాజకీయ వైభోగాన్ని అందించిన కేసీఆర్ (టిఆర్ఎస్) ప్రభుత్వం ఏ ఒక్కరోజు రాజకీయ పదవితో రుణం తీర్చుకోవాలన్న ఆలోచన చేయకపోవడంతో పెద్ద ఎత్తున విమర్శలు వెలువెత్తాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్ల తర్వాత మొదటి దశ ఎన్నికలు అనంతరం ఐదు సంవత్సరాల పదవీ కాలం పూర్తయిన తర్వాత సముచిత స్థానం లభించలేదని పార్టీ మారాలని మంచి అవకాశం ఇస్తామని కాంగ్రెస్, బిజెపి, బీఎస్పీ పార్టీలు ఆశ చూపిన తాను నమ్ముకున్న కెసిఆర్ వైపే తన ప్రయాణం అంటూ మరో ఐదు సంవత్సరాలపాటు పార్టీ సేవ చేస్తూ ముందుకు నడిచిన ఎలాంటి కనీస ప్రాధాన్యత ఇవ్వకుండా పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా 2023 ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీలో పార్టీ పెద్దలుతెలంగాణ తొలిఅమరవీరునీ కుటుంబానికి న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఎలాంటి ప్రాతినిధ్య పదవి ఇవ్వకపోవడం శోచనీయం. కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా 10 సంవత్సరాలు ఉన్న సందర్భంలో పలుమార్లు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి కుటుంబానికి కెసిఆర్ ప్రభుత్వం ఏమీ చేయలేక పోయిందని విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు ఈరోజు అందలం ఎక్కాక శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు ఎలాంటి న్యాయం చేయకపోవడం ఎంతవరకు సమంజసమని తెలంగాణ ఉద్యమకారుల ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాసోజు శంకరమ్మ కు సరియైన ప్రాధాన్యత కూడిన పదవి ఇచ్చి సత్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్. రవీంద్ర కుమార్ కోరారు. మంగళవారం చింతపల్లి కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు అండేకార్ .అశోక్,మాజీ సర్పంచ్ నాదరి. రమేష్,అండేకార్. వెంకటేష్ తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్. రవీంద్ర కుమార్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృధి సంక్షేమ పథకాలే మన అభ్యర్థులను గెలిపిస్తాయి అని ఆయన అన్నారు.రెండేళ్ల నుండి కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ చేసిన మోసాలు, బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ప్రజల వద్దకు వెళ్లాలి అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కే. బిల్యా నాయక్,కంకణాల .వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం .చంద్రశేఖర్ రెడ్డి, కుంభం. శ్రీశైలం గౌడ్ ,బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరిక



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియల గ్రామంలో బుధవారము కాంగ్రెస్ పార్టీ నుండి గుగులోతు కుమార్ , ఇస్లావత్ బికున నాయక్ ,గుగులోత్ అరుణ్ , దిరావత్ శ్రీకాంత్ , ఇస్లావత్ అర్జున్ , గరిసె నర్సింహా ,మొగిలిపాక అశోక్ , ధీరావత్ సందీప్ నాయక్ తో పాటు సుమారు 20 మంది కార్యకర్తలు మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్ , బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ధీరావత్ వెంకటేష్ నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి యాదగిరి ,మండల నాయకుడు నోముల మాధవరెడ్డి,మాజీ ఎంపీటీసీ రాజానారాయణ , గరిసె జంగయ్య , ఉడుతల వాసుదేవ్ , రెవల్లి యాదగిరి , మొగిలిపాక సుధాకర్ ,దిరావత్ మహేందర్ , దిరావత్ భూపాల్ ,తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:



తనకు ఒక్క సారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పెద్దగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పకీరు లత నర్సిరెడ్డి అన్నారు. బుధవారము వారు మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అందేలా కృషి చేస్తానన్నారు.తమకు ఒక్క అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**కనగల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాటలు, పాటల పోటీలు నిర్వహించారు . గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పద్మ హాజరై మాట్లాడారు. దివ్యాంగుల విద్యార్థులను అందరు విద్యా ర్థులచే అభిమానించి ఆదరించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలను అందిస్తుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు గుణాత్మకమైన విద్యను ఎప్పటికీ కల్పిస్తుందన్నారు. దివ్యాంగుల విద్యార్థులను సామాన్య తో పాటు విద్యను అందిస్తూ అందిస్తూ, ఉన్నత విద్య వైపు మరలించుటకు సిబ్బంది అన్ని ప్రయత్నాలు చేస్తుందన్నారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సృజనకుమారి, సుజాత, ఐ ఆర్ టి బి. సుజాత తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన అఖిలపక్ష నాయకులు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మద్యం దుకాణాలను ఊరుకు దూరంగా తరలించేందుకు సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని బుధవారము అఖిలపక్ష నాయకులు కలిసి పుష్పగుచ్ఛంతో శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీత శ్రీరాములు ,సార బాలయ్య గౌడ్, శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్ ,భారత లవ కుమార్, చింతకింది రమేష్ ,చౌదరి మెట్టు బిక్షపతి, కొయ్యడ నరసింహ ,మెరుగు శశికళ ,గుండు పాండు, పెద్దల సుధాకర్, మేకల మోహన్ రెడ్డి, కర్నాటి పురుషోత్తం, పూల నరసింహ ,వేముల సుమన్, కండే విజయ్ ,కోట రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మహమ్మద్ .సర్వర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ కార్యదర్శి , ఆర్యవైశ్య సంఘం చింతపల్లి మండల అధ్యక్షుడు వందనపు .ఆంజనేయులు, దాచేపల్లి మధుతో పాటు 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా దేవరకొండ ఎమ్మెల్యే. నేనావత్.బాలునాయక్ ఆహ్వానించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ లోకి చేరుతున్నారు అని అన్నారు..ప్రజలతో మమేకమై, అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్,బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల అభ్యున్నతికి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి వర్గానికీ మేలు జరుగుతున్నాయి అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముచ్చర్ల .గిరి, గోవింద్. గిరి ,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా బిచ్చు ఏకగ్రీవ ఎన్నిక



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలం రాజన్ననాయక్ తండాలో గ్రామ పంచాయితీలోని ప్రజలు సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూఖ్య బిచ్చు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచి భూక్య బిచ్చు మాట్లాడుతూ తండా అభివృద్ధికై పాటు బడతానని ప్రజలకు ఎల్లవేళలా తోడు ఉంటానని అన్నారు. నన్ను ఏకగ్రీవంగా అనుకున్న రాజన్న నాయక్ తండా గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రాథమిక పాఠశాలలో వికలాంగుల దినోత్సవం



నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ హిల్ కాలనీ పిఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు పాటల పోటీలు,వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వికలాంగుల పట్ల మనకు ఉండాల్సిన బాధ్యతలు అదేవిధంగా వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలు వారిపట్ల సమాజానికి ఉండవలసిన బాధ్యతలు, హక్కులు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలు గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు వెంకటరమణ,ఉపాధ్యాయులు సతీష్ కుమార్, వెంకన్న ,ప్రసాదరావు ,రేణుక, సంధ్య, విజయ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.

## ప్రమాదవశాత్తూ పుష్కరిణిలో పడి బాలుడు మృతి

యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్: యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని కొండ కింద దేవస్థానం పుష్కరిణలో ప్రమాదవశాత్తు బాలుడు పడిపోయి మృతి చెందిన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట పట్టణ పరిధిలో కళ్యాణ కట్ట వద్ద ఉన్న పుష్కరిణిలో(గుండం ) బుధవారం రోజు ఉదయం 9:00గంటలకు టీకోలు సంతోష్ పది సంవత్సరాలు గల బాలుడు కళ్యాణ కట్ట వద్ద ఉన్న తమ తల్లిదండ్రుల దగ్గర నుండి ఆడుకోవడానికి పుష్కరిణి (గుండం ) దగ్గరకు వెళ్లి కాలుజారి అందులో పడిపోయి ఊపిరాడ కుండా ప్రాణాలు విడిచాడు. బాలుడి తల్లి అయినా టీకోలు బుజ్జమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ రిజిస్టర్ చేసి బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం తన తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. యాదగిరిగుట్ట స్వామివారి దర్శనానికి వచ్చామని రాత్రి కళ్యాణ కట్ట బస చేశామని బుధవారం రోజు ఉదయం 9:00 గంటలకు ఇలా జరిగిందని మృతుడి తల్లి తెలిపారని, మృతుడి స్వస్థలం అభిస్పేట్ మియాపూర్ హైదరాబాద్ అని పోలీసులు తెలిపారు.

## నామినేషన్ కేంద్రాల తనిఖీ



మోత్కూర్, మేజర్ న్యూస్: మండలంలోని అనాజిపురం, పాటిమట్ల క్లస్టర్ల నామినేషన్ కేంద్రాలను బుధవారం ఆర్డిఓ కృష్ణారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఎన్నికల నియమావళినిఅందరూ పాటించాలని సూచించారు. 10 గ్రామ పంచాయతీలకు సంబంధించి పాటిమట్ల, అనాజిపురం,ముశిపట్ల మూడు క్లస్టర్లలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభించారు.పాటిమట్ల క్లస్టర్ లో పాటిమట్ల 3, సదర్శపురం గ్రామానికి సంబంధించి 3, నామినేషన్లు దాఖలు అయినట్లు, ముశిపట్ల క్లస్టర్లో ముశిపట్ల ఒకటి, రాగి బావి 5, పనక బండ రెండు, పాల దుగు మూడు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో బాలాజీ తెలిపారు. అనాజిపురం క్లస్టర్లో సాయంత్రం ఏడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు.

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం



రామన్నపేట, మేజర్ న్యూస్:వెల్లంకి గ్రామ సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బిజెపి పార్టీ బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇదం రాధా శ్రీనివాస్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజలతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడానికి తాను ముందుంటానని వారు పేర్కొన్నారు. జిపి పరిధిలోని సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసానని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల్లో తమకు అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని ఎల్లప్పుడు ప్రజలకు ఓటర్లకు రుణపడి ఉంటానని వారు తెలిపారు.

## ఇద్దరు సర్పంచ్‌లు ఏకగ్రీవం..!





మర్రిగూడ ,మేజర్ న్యూస్: స్థానిక సంస్థల గ్రామ సర్పంచ్ నామినేషన్లకు సంబంధించి ఉపసంహరణకు నిన్న మధ్యాహ్నం మూడు గంటల వరకు చివరి డెడ్ లైన్ ఉండడంతో మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో నామినేషన్ ఉప సంహరణ అంతర్గత రాజకీయం ఉత్కంఠం రేపింది. చివరి నిమిషం వరకు ఆయా గ్రామాల్లో అటు సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు సై తం ఏం జరుగుతుందన్న కోణంలో నామినేషన్ కేంద్రాల వద్ద పడికాపులు కాచి వేచి చూచారు. మండలంలో కమ్మగూడ గ్రామపంచాయతీ ఎస్టీ మహిళ రిజర్వే షన్ ఉండడంతో అక్కడ నలుగురు నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృ ద్ధి కోసం రంగంలోకి దిగిన పెద్దమనుషులు అభ్యర్థులను కూర్చోబెట్టి రమావత్ విజయను ఏకగ్రీవం చేశారు. 8 వార్డులలో ఏడు వార్డులో ఏకగ్రీవం అయ్యా యి. కొట్టాల గ్రామపంచాయతీ జనరల్ రావడంతో ఐదుగురు సభ్యులు నామి నేషన్ దాఖలు చేశారు. ప్రజల సమ్మతితో కల్లెట్ల లింగయ్య ఏకగ్రీవమయ్యారు.

## పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఏనుగు కొండల్ రెడ్డితో పాటు సీనియర్ నాయకులు పెద్దబోయిన రామకృష్ణ, వర్కాల రమేశ్, చీమల సత్యనారాయణ, పలువురు కార్యకర్తలు బుధవారముహైదరాబాద్ లోని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్, మాజీ ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, సర్పంచ్ అభ్యర్థి మోటె బాలు, నాయకులు ఏనుగు దర్శనె డ్డి, వర్కాల బాలచందర్, ఎండీ లాయిక్, కందాల గణేశ్, సంగెం గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు టైమ్స్ కళాశాల విద్యార్థి ఎంపిక



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో కనగల్ తెలంగాణ మోడల్ స్కూల్లో అండర్ 19 బాల బాలికల ఖో- ఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భువనగిరి టైమ్స్ కళాశాలకు చెందిన బోల్లేపల్లి రాఘవేంద్ర (బైపీసీ సెకండియర్) రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి. అంజయ్య బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 5,6,7 తేదీల్లో సికింద్రాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో రాఘవేంద్ర పాల్గొంటారని ఆయన అన్నారు . ఈ సందర్భంగా టైమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ బోటనీ వెంకన్న, కరస్పాండెంట్ అవినాష్ కుమార్ రాయ్,అధ్యాపకులు , ఖో ఖో పోటీలకు రాష్ట్ర స్థాయికి ఎంపికైన రాఘవేంద్ర ను అభినందించారు.

## శ్రీకాంత్ చారికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి విద్యార్థి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి. అనంతరం మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమంలో శ్రీకాంతాచారి చేసిన ప్రాణ త్యాగాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అమరుడు శ్రీకాంత్ చారి చరిత్రలోనే నిలిచిపోయిన వ్యక్తి అని రాబోయే తరాలలో శ్రీకాంతచారి మలిదశ ఉద్యమంలో చేసిన సేవలను చివరకు ప్రాణ త్యాగం చేసిన తొలి అమరుడు శ్రీకాంత్ చారి చరిత్ర పాఠ్యపుస్తకాలలో విద్యార్థులు చదివే రోజులు త్వరలో వస్తాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కొప్పుల వేణారెడ్డిని కలిసిన సర్పంచ్ అభ్యర్థి



సూర్యాపేట, మేజర్ న్యూస్: సూర్యాపేట మండలంలోని ఇమాంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొండ అంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి రవీందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు.

## ప్రారంభమైన నామినేషన్ స్వీకరణ ప్రక్రియ

చౌటుప్పల్, మేజర్ న్యూస్ :గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడవ విడత మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 7 నామినేషన్ స్వీకరణ కేంద్రాలల్లో ప్రక్రియ బుధవారం ప్రారంభమయ్యాయి.మండలం వ్యాప్తంగా ఏడు కేంద్రాలలో మొదటి రోజు సర్పంచ్ అభ్యర్థులుగా 22 నామినేషన్లు దాఖలు, 66 వార్డు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు ఆయ కేంద్రంలోని రిటర్నింగ్ అధికారులకు చేసినట్లు ఎంపిడివో బొజ్జ సందీప్ కుమార్ వెల్లడించారు.

## రాత్రి వరకు కొనసాగిన నామినేషన్ల స్వీకరణ

చౌటుప్పల్, మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా తుది విడత లో భాగంగా తొలి రోజు మండల పరిధి చిన్నకొండూరు గ్రామ క్లస్టర్ లో సర్పంచ్,వార్డు అభ్యర్థుల నామపత్రాల స్వీకరణ రాత్రి 8వరకు కొనసాగినట్లు రిటర్నింగ్ అధికారి కర్నె శివ కుమార్ తెలిపారు.సాయంత్రం 5 గంటల నుండి 8గంటల వరకు 17నామినేషన్లు దాఖలైనట్లు వెల్లడించారు.

## గెలిపిస్తే గ్రంథాలయం ఏర్పాటు చేస్తా



రామన్నపేట, మేజర్ న్యూస్:గ్రంథాలయం దేవాలయం తో సమానమని, యువత, విద్యార్థులకు, నిరు ద్యోగులకు తనసొంత నిధులతో గ్రామంలో గ్రంథా లయం ఏర్పాటు చేస్తానని నీర్నేముల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంపై శ్రద్ధ వహించి డ్రైనేజీ వాటర్ సమస్య, సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.